# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.08.11.2025.**

## రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నియంత్రణలో బాగంగా "స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో" నిర్వహించిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్.

రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు పోలీసు అదికారులు వారి వారి సిబ్బందితో కలిసి ది.**07/08-11-2025** న రాత్రి/ తెల్లవారుజాము సమయంలో (02.00 గంటల నుండి 05.00 గంటల వ్యవధిలో) మాచవరం మహానాడు రోడ్డులో, సత్యనారాయణ పురం శారదా కళాశాల సమీపంలో, భవానిపురం గొల్లపూడి హైవే సమీపంలలో, తిరువూరు హైవే సమీపంలోమరియు జి. కొండూరు హైవే సమీపంలలో పోలీసు అధికారులు స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ముఖ్య ప్రదేశాలలో వాహన తనిఖీలను చేయడం జరిగింది.

రాత్రి సమయాలలో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించు వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారు జామున అనగా 2 గంటల నుండి 5 గంటల ప్రాంతాలలో నిద్రలోకి జారుకోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు మరియు ఎన్నో కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమం వలన చాల వరకు రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు.

* * *